## క్లుప్తంగా

### బీబీనగర్ ఎస్‌హెచ్‌ఓ సైదులు బదిలీ

- ఎస్‌ఐ2గా వచ్చిన యుగేంధర్‌ను ఎస్‌హెచ్‌ఓగా మార్చుతూ ఉత్తర్వులు

**బీబీనగర్:** బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌లోని ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న సైదులును స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీ చేస్తూ రాచకొండ కమిషనరేట్ నుంచి సీపీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం విడుదల చేసిన ఎస్‌ఐల బదిలీల జాబితాలో బీబీనగర్ ఎస్‌హెచ్‌ఓ సైదులు పేరు లేదు. కానీ ఇక్కడ ఎస్‌ఐ 2గా విధులు నిర్వహిస్తున్న నాగరాజును ఎస్‌హెచ్‌ఓ హోదాలో ఆత్మకూర్‌కు బదిలీ చేశారు. ఈయన స్థానంలో ఎస్‌ఐ 2గా హోదాలో నారాయణపూర్‌లోని ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న యుగేంధర్ బీబీనగర్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. కాగా.. శనివారం రాత్రి రాచకొండ సీపీ ఎస్‌ఐ సైదులును స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీ చేయడంతో పాటు, ఎస్‌ఐ2గా బీబీనగర్‌కు బదిలీపై వచ్చిన యుగేంధర్‌ను ఎస్‌హెచ్‌ఓగా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేశారు.

### ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

**రామన్నపేట:** ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో రెండో రోజు శనివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆలయానికి రూ.15వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పిట్ట రాంరెడ్డి, చిరబోయిన రవియాదవ్, బోడ నారసింహ, సునీల్, నరసింహ, నవీన్, పరమేష్ పాల్గొన్నారు.

### బీజేపీలో చేరిక

**భువనగిరిటౌన్ :** భువనగిరి మండలం జమ్మాపూరానికి చెందిన పలువురు క్రిస్టియన్ యువతీ, యువకులు జార్జ్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీలో చేరారు. వీరికి బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నల్లమాలస శేఖర్, జోజప్పా, జైపాల్, బాలస్వామి, జ్యోతి, ప్రియాంక, ఫాతిమ, ప్రియాంక స్వామి, మోయిజ్ ఉన్నారు.

### కార్మిక గర్జన కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కల్లూరి మల్లేశం

**భూదాన్‌పోచంపల్లి:** భువనగిరిలో ఆదివారం నిర్వహించనున్న కార్మిక గర్జన సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో కార్మిక గర్జన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రాణత్యాగాలు చేసి సాధించుకొన్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెడుతుందని ఆరోపించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, లక్ష్మయ్య, కృష్ణ, చెన్నయ్య, లింగయ్య, శ్రీను, నర్సింహ, యాదయ్య, దర్శన్, లింగస్వామి, మల్లయ్య, లచ్చయ్య, నగేశ్, పాండు, బసవయ్య, వెంకటేశ్, బాలకృష్ణ, జంగయ్య, పాండు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు కార్మిక గర్జన



మాట్లాడుతున్న మాయ కృష్ణ

**భువనగిరిటౌన్:** మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా భువనగిరిలో ఆదివారం నిర్వహించనున్న కార్మిక గర్జనను విజయవంతం చేయాలని సీఐటీయూఐ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు. ఈమేరకు శనివారం ఆయన స్థానికంగా కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మాతయ్య, ఉదర్, రామచందర్, కళమ్మ తదితరులు ఉన్నారు.

### పాటిమట్లలో సీపీఎం ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం కార్యకర్తలు

**మోత్కూరు:** మే డే వారోత్సవాల్లో భాగంగా శనివారం మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు వనం శాంతికుమార్ సీపీఎం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం మండల నాయకుడు దడిపల్లి ప్రభాకర్, నాయకులు కురుమేటి యాదయ్య, దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, రాచకొండ సుధాకర్, బండి రవి, సాయిలు, సోమయ్య, సాంబయ్య, రసూల్, మెతుకు అంజయ్య, రసూల్, సుగుణమ్మ, రాములమ్మ, సత్తమ్మ, రాములు, ఇస్తారి, యాదగిరి, యాదమ్మ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కల్వర్టులు

- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- గతేడాది కుర్రారం కాజ్‌వేపై నుంచి పడి ఇద్దరు యువతులు మృతి
- బ్రిడ్జీల ఏర్పాటుకు నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు



కుర్రారం దారిలో ప్రమాదకరంగా ఉన్న కాజ్‌వే, ఇరువైపులా కట్టిన కర్రలు



పారుపల్లి కల్వర్టుకు చేసిన తాత్కాలిక మరమ్మతులు

**రాజాపేట:** మండల కేంద్రం నుంచి కుర్రారం వెళ్లే దారిలో దోసలవాగు వద్ద కాజ్‌వే ప్రమాదకరంగా మారింది. దీంతో తరచూ ద్విచక్రవాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు. గతేడాది ఈ కాజ్‌వే నుంచి జారిపడి ఇద్దరు యువతులు మృత్యువాత పడిన సంఘటన తెలిసిందే. గతేడాది కాజ్‌వేకు ఇరువైపులా తాత్కాలికంగా కర్రలు కట్టి వదిలేశారు. అదేవిధంగా గత వర్షాకాలంలో వరద నీటికి పారుపల్లి వాగు కొట్టుకుపోయింది. తిరిగి వర్షాకాలం సమీపిస్తున్నా నేటికీ ఎలాంటి పునరుద్ధరణ చర్యలు చేపట్టలేదు.

**బ్రిడ్జీల నిర్మాణమెప్పుడో..**

ప్రతి ఏడాది వర్షాకాలంలో పారుపల్లి, రాజాపేట, కాల్వపల్లి గ్రామాల వాగులపై ఉన్న కల్వర్టులపై నుంచి వచ్చే వరద ఉధృతికి ప్రయాణికులు దాటాలంటే కష్టంగా మారుతుంది. ఈ కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని ఎన్నోసార్లు ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు విన్నవించారు. కానీ నేటివరకు తాత్కాలిక మరమ్మతులు తప్ప ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు.

**నిధుల మంజూరైనా..**

వరద ఉధృతికి దెబ్బతిన్న పారుపల్లివాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.12.6కోట్లు మంజూరయ్యాయి. ఇందులో రూ.7.5 కోట్లు బ్రిడ్జి నిర్మాణం కోసం వినియోగించి మిగతావి దారి ఏర్పాటు కోసం వెచ్చించాలి. బేగంపేట వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీ, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ (ఎస్‌డీపీ) నిధుల కింద రూ. 1.5 కోట్లు మంజూరయ్యాయి. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనా నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. కాగా.. కాల్వపల్లి, ఆలేరు మండలంలోని కొలనుపాక వాగుపై బ్రిడ్జీల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు పంపించారు.

**కల్వర్టులను పునరుద్ధరించాలి**



ఇప్పటికే కుర్రారం కాజ్‌వే నుంచి గతేడాది ఇద్దరు యువతులు జారిపడి మృతి చెందారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకముందే కుర్రారం కాజ్‌వే, పారుపల్లి, బేగంపేట, పొట్టిమర్రి కల్వర్టులు పునర్నిర్మాణం చేపట్టాలి. బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు మంజూరైనా నేటికీ పనులు ప్రారంభించడం లేదు.

– జూకంటి ప్రవీణ్‌కుమార్, పారుపల్లి గ్రామస్తుడు

**త్వరలోనే బ్రిడ్జీల నిర్మాణం చేపడతాం**



పారుపల్లి, బేగంపేట గ్రామాల వాగులపై బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. కాల్వపల్లి, ఆలేరు మండలంలోని కొలనుపాక వాగులపై బ్రిడ్జీల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించాం

– భరత్, ఆర్‌అండ్‌బీ ఏఈ

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- టీపీసీసీ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి



కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, కోదండరెడ్డి తదితరులు

**ఆలేరు రూరల్ :** వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్ని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొనుగోళ్లు వేగవంతం చేయాలని, కాంటా అయిన వడ్లను ఎప్పటికప్పుడు మిల్లులకు ఎగుమతి చేయాలని, తడిసిన, రంగు మారిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఆలిండియా ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డితో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండడంతో వర్షాలకు తడిసి రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తానని అధికారులు ప్రకటించినా మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారని, క్వింటాకు నాలుగు కిలోలు తరుగు తీస్తున్నారని తెలిపారు. మిల్లర్లు సకాలంలో దిగుమతి చేసుకోకపోవడం కొనుగోళ్లపై ప్రభావం చూపుతుందన్నారు. కొనుగోళ్లు ప్రారంభించి 20 రోజులు గడిచినా ఇప్పటి వరకు సగం కూడా పూర్తి కాలేదన్నారు. ఎకరాకు 10 వేలు చొప్పున పరిహారం ఇస్తామని సీఎం సీఎం కేసీఆర్ ప్రకటించినా ఇప్పటికి వరకు బాధిత రైతులకు అందలేదన్నారు. ధాన్యం డబ్బులు సకాలంలో రైతులు ఖాతాల్లో జమ చేయాలని, తడిసిన, రంగుమారిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.40వేలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ చేవెళ్ల జిల్లా అధ్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరం



చిత్రలేఖనంలో పాల్గొన్న విద్యార్థులు

**భువనగిరి:** సాక్షి మీడియా గ్రూప్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ ఐఐటీ క్యాంపస్‌లో నిర్వహిస్తున్న చిత్రలేఖనంపై వేసవి ఉచిత శిక్షణ శిబిరం రెండో రోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆవుల వినోద్ కుమార్ విద్యార్థులకు చిత్రలేఖనంపై మెళకువలు నేర్పించారు. క్లబ్ డైరెక్టర్ పగిడాల జలందర్ రెడ్డి శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు.

## మున్సిపాలిటీలోని సమస్యలన్నీ పరిష్కరిస్తా..

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం తదితరులు

**చౌటుప్పల్:** మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారానికి ఆయా వార్డుల్లో పర్యటిస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 19వ వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో, అదేవిధంగా తంగడపల్లిలోని 6వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని కౌన్సిలర్ ఆలె నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానని, ఆదివారం ఆయా వార్డుల్లో పర్యటిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, స్థానికులు బొడ్డు అంజిరెడ్డి, గుర్రం నర్సింహ, గోశిక రాజేందర్, అన్నెమోని వెంకటేశం, పాండు, వర్కాల ప్రసాద్, కిష్టయ్య, వెంకటేశం, రమేష్, నేదునూరి గణేష్, అరిగె లింగస్వామి, పల్లపు నరేష్, కైరంకొండ వెంకటనర్సయ్య, బడుగు నర్సింహ్మ, జెల్ల విజయ్, జంగయ్య తదితరులున్నారు.

## వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

**వలిగొండ:** ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. శనివారం వలిగొండ మండలంలోని మొగిలిపాకలో టీఆర్‌ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన సౌజన్యంతో హైదరాబాద్‌లోని ఆమోర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన 50 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని శశికళారెడ్డి, ఎంపీటీసీ తుమ్మల వెంకట్ రెడ్డి, సూరకంటి వెంకట్ రెడ్డి, పలుసం రమేష్, మొగుళ్ల శ్రీనివాస్, ఎడ్ల నిరంజన్ రెడ్డి, నోముల మల్లేష్, మొగిలిపాక శ్రీలత, జక్కుల శంకరయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న బీఆర్‌ఎస్

- ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి



మాట్లాడుతున్న ఏఐసీసీ సభ్యురాలు స్రవంతి, చిత్రంలో పీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాష్

**చౌటుప్పల్:** బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, పీసీసీ అధికార ప్రతినిధి పున్న కై లాష్ అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీలేదని ఆరోపించారు. కొద్దిరోజుల్లోనే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించుతారన్నారు. ఈనెల 8న సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీకి ఏఐసీసీ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు బోయ రామచంద్రం, ముద్దం నర్సింహ, చామకూర రాజయ్య, చెరుకు లింగస్వామి, ఆవుల ఏసుదాసు, దయాకర్‌రెడ్డి, వర్కాల రాము, ఊదరి శ్యామ్, కడెం లింగస్వామి, పార శ్యామ్, ఎండీ వసీమ్, తొర్పునూరి శ్రీకాంత్ తదితరులున్నారు.

## సంక్షిప్త సమాచారం

**→ మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ**

**భూదాన్‌పోచంపల్లి:** మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఇంటింటా సీపీఎం కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడశ్ల నాగభూషణం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేశ్, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య, బీమగాని నర్సింహ, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

**→ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించాలి**

**భువనగిరిటౌన్:** భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్‌కాలనీలో ఉన్న శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. శనివారం శ్మశాన వాటికను సందర్శించి మాట్లాడారు.

**→ సానుకూల ప్రకటన చేయాలి**

**భువనగిరిటౌన్:** బీఎస్పీ చీఫ్ మాయావతి ఎస్సీ వర్గీకరణ పట్ల సానుకూల ప్రకటన చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**→ కార్మికులకు క్రీడాపోటీలు**

**చౌటుప్పల్ :** మేడే వారోత్సవాలను పురస్కరించుకొని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కార్మికులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రారంభించారు. దేవయ్య, మీసాల రవి, జావెద్‌ఖాన్, మహేష్, శ్రీధర్‌రెడ్డి, రమేష్, లింగస్వామి, సంజీవ ఉన్నారు.

**→ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**బొమ్మలరామారం:** గొర్రెలు, మేకల పెంపకం దారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ కోరారు. బొమ్మలరామారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రెండో విడత గొర్రెల పంపిణీపై లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి సునీత, అఖిల, ఎంపీటీసీ హేమంత్ రెడ్డి, సర్పంచ్ బీరప్ప, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

**→ తెలంగాణ భరోసా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ**

**మోత్కూరు:** హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మోత్కూరు మండలంలోని సదర్శాపురం గ్రామంలో బహుజన నాయకులు వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు.

**→ బొడ్రాయి ప్రతిష్ఠాపన**

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలో శనివారం వేమన పీఠాధిపతులు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, బీజేపీ రాష్ట్ర నాయకుడు కాసం వెంకటేశ్వర్లు, హరిశంకర్‌గౌడ్, అబ్బయ్య, మురళీధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

**→ ధాన్యం పరిశీలన**

**మోత్కూరు:** ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి, తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని రైతు సంఘం మండల నాయకుడు దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాలడుగు ఐకేపీ కేంద్రంలో తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి



చౌటుప్పల్: కార్యదర్శులకు మద్దతుగా దీక్షలో కూర్చున్న బీజేవైఎం నాయకులు



వలిగొండలో కార్యదర్శుల సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న జహంగీర్

**భువనగిరిటౌన్:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు. భువనగిరి మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపారు. ఆయన వెంట ఎదునూరి మల్లేశం, సిల్వర్ ఎల్లయ్య, రాజు, మహేందర్, వెంకటేష్, పద్మారెడ్డి, అనిల్, సంతోష్ ఉన్నారు.

**చౌటుప్పల్:** జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగాల రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా వారు చేపట్టిన సమ్మెకు బీజేవైఎం నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పబ్బు వంశీ, సందగళ్ల కిరణ్, నిరంజన్‌రెడ్డి, ప్రవీణ్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు యాదగిరిగుట్ట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం కొనసాగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణ, నరేష్, అనురాధ, రోజా, రామచంద్రు, రాజేష్, ఉబేష్, గణేష్ తదితరులున్నారు.

**రామన్నపేట:** జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె శనివారం తొమ్మిదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా రామన్నపేటలో దీక్షా శిబిరం వద్ద కార్యదర్శులు తమ బాధలను పాటల రూపంలో వినిపించారు. అనంతరం మండల పరిషత్ ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు స్వరూప, మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, శిరీష, రసూల్, రమేష్, నరేష్, రమాదేవి, పావని, లావణ్య, ఉపేందర్, మహేష్, అయ్యప్ప రెడ్డి, సుధ, పవన్ పాల్గొన్నారు.

**వలిగొండ:** రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న కార్యదర్శులకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో కార్యదర్శుల పాత్ర కీలకమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో మాటూరి బాలరాజు, మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామి, రేఖల లక్ష్మీనారాయణ, తండ వెంకటేష్ పాల్గొన్నారు.

**వలిగొండ:** మండల కేంద్రంలో జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ మాట్లాడుతూ ఈ నెల 8న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నజీర్, శ్రీనివాస్, శివ, రమేష్, హుస్సేన్, నవనీత, కవిత, అశ్విని, లక్ష్మి, రేణుక, స్వప్న, జలందర్, లింగస్వామి, సాయి పాల్గొన్నారు.

**మోటకొండూర్:** మోటకొండూర్‌లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శనివారం జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి మద్దతు తెలిపారు. అనంతరం కార్యదర్శులు గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో భూమండ్ల స్వాతి, కోటేశ్వర్, శశిధర్‌రెడ్డి, సోఫియా, అశోక్ తదితరులున్నారు.

**గుండాల:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెలో భాగంగా శనివారం గుండాల మండల పరిషత్ ఆవరణలో శ్రమ దానం, మెహందీ కార్యక్రమాలు నిర్వహించారు. సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, రాజు, బాలలక్ష్మి, ప్రియాంక, విజయ, సరిత, డి.రాజు, సైదులు, రమేష్, నూరోద్దీన్, మధు, మౌనిక, నాగరాజు, రామ్‌నాయక్ పాల్గొన్నారు.

**కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి**

**ఆత్మకూరు(ఎం):** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన మాట్లాడారు. ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ఉన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సంస్థాన్ నారాయణపురంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం కొనసాగింది. సమ్మెకు యువజన సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. వారిలో జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షుడు బోయిన వెంకటేష్, మండల కమిటీ అధ్యక్షుడు అమరేందర్, జిల్లా కమిటీ సభ్యులు మమత, సుభాష్, పాండు, గౌరవ అధ్యక్షుడు నరేష్, లక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గంగారాం, శ్రీశైలం, సిహెచ్ సతీష్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

**బొమ్మలరామారం:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎంపీటీసీ, కిసాన్ మోర్చా కార్యవర్గసభ్యుడు పక్కీరు రాజేందర్‌రెడ్డి శనివారం పంచాయతీ కార్యదర్శులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు, కుశంగల భాను, హనుమాన్, వెంకటరమణ, పద్మజ సురేంద్రనాథ్, రమాదేవి, స్వప్న, మల్లేష్ పాల్గొన్నారు.

**తుర్కపల్లి:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు దార మహేందర్ కోరారు. శనివారం తుర్కపల్లిలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శులు లాలయ్య, శ్రీనివాస్, వెంకటేష్, సాయికుమార్, మధు, కొండయ్య, బాలరాజు, అల్తాఫ్, ఆంజనేయులు, సందీప్‌రెడ్డి, అరుణ్, చంద్రమౌళి తదితరులున్నారు.

### రాజాపేట ఎస్సైగా సుధాకర్‌రెడ్డి



**రాజాపేట:** రాజాపేట ఎస్సైగా సుధాకర్‌రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై బొమ్మలరామారం మండలానికి వెళ్లారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన సుధాకర్‌రెడ్డి రాజాపేటకు బదిలీ అయ్యారు.

### ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

**బొమ్మలరామారం:** మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శ్రీతిరుమలనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి మర్యాల గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ మోకు మధుసూదన్‌రెడ్డి రూ.1,11,116లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకురాలు మచ్చ శ్రీదేవిచంద్రమౌళిగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మీనరసింహాచార్యులు దాత మధుసూదన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

### 82మందికి జరిమానా

**యాదగిరిగుట్ట:** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 82మందికి ఆలేరు జేఎఫ్‌సీఎం కోర్టు శనివారం జరిమానాతో పాటు జైలు శిక్ష విధించినట్లు యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ శివశంకర్ గౌడ్ తెలిపారు. 48మందికి రూ.2వేల జరిమానా విధించగా, 27మందికి రూ.2000 జరిమానాతో పాటు ఒక రోజు జైలు శిక్ష పడిందన్నారు. ఆరు మందికి రూ.2వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష, ఒకరికి రూ.2వేల జరిమానాతో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష అమలు చేశారన్నారు.

### ప్రతిభను చాటుకోవాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

**బీబీనగర్:** నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పాఠశాలల్లో నిర్వహించే పోటీ ప్రదర్శనల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వేసవి శిబిరంలో భాగంగా బీబీనగర్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పెయింటింగ్స్, నృత్య, నాటక ప్రదర్శనలు ముగియడంతో శనివారం ముగింపు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, రీజనల్ కోఆర్డినేటర్ రజిని, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహారావు పాల్గొన్నారు.

### శ్రీసీతారాముల కల్యాణం

**అడ్డగూడూరు:** మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా సుప్రభాత సేవ, ప్రత్యేకార్చనలు జరిపించా రు.

### ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట బీజేపీ నిరసన



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

**ఆలేరురూరల్:** ఆలేరులో అసంపూర్తిగా ఉన్న రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా దీక్షా స్థలి నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. పడాల శ్రీనివాస్, చిరిగె శ్రీనివాస్, జహంగీర్, దశరథ, రాజు, మల్లయ్య, ఆంజనేయులు, రమేష్ తదితరులున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**బొమ్మలరామారం:** మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 1994– 95 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం స్థానికంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యనేర్పిన గురువులను సన్మానించారు. పోలగొని కరుణాకర్ గౌడ్, రామడి కూచిరెడ్డి, బోనంకూర మల్లేష్, దాసరి బాల్‌రెడ్డి, రామిడి వెంకట్ రామ్‌రెడ్డి, రమేష్, హరిశంకర్, ఆంజనేయులు, హరిత, భాగ్యలక్ష్మి, సుజాత, లలిత, విజయ, విమల, సునీత పాల్గొన్నారు.